# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 59 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 11 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# 3 నెలల్లో సీవరేజ్ టన్నెలింగ్ ప్రాజెక్టు పూర్తి చేయాలి

**జలమండలి ఎండి అశోక్ రెడ్డి**

**ఇప్పటికే 92శాతం పనులు పూర్తి**

**4,5,6 డివిజన్‌లోని మురుగు సమస్యకు పరిష్కారం**

**ఎస్టీపీకి మళ్లించి శుద్ధిచేయనున్న జలమండలి.**

**ప్రాజెక్టు పనులను సందర్శించిన ఎండీ అశోక్ రెడ్డి**

హైదరాబాద్, జూన్ 10(ప్రభాత ఉదయం) సీవరేజ్ టన్నెలింగ్ ప్రాజెక్టు వివిధ ప్రాంతాల్లో నిర్మాణదశలో ఉన్న పనులను జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సందర్శించారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి నింబోలి అడ్డా వరకు ట్రెంచ్‌లెస్ టెక్నాలజీతో నిర్మిస్తున్న సీవర్ ట్రంక్ మెయిన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.మొదటగా కింగ్‌కోటి, కాచిగూడ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి.. పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులలో వేగంపెంచి 40 రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అవసరమైతే రెండు షిఫ్టుల్లో పనులు చేపట్టాలని అన్నారు. కాగా, కింగ్‌కోటివద్ద 35 మీటర్ల విస్తరణ పూర్తి అయ్యిందని, మ్యాన్‌హోల్ నిర్మాణం చేపడుతామని అధికారులు వివరించగా.. ఏకకాలంలో పనులు చేపట్టి 40 రోజుల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కాచిగూడ వద్ద 200 మీటర్ల మేరకు చేపట్టిన పైపు విస్తరణ పనులు పూర్తికాగా, ఇక్కడి రెండు ప్రాంతాలలో రెండు వారాల్లో మ్యాన్‌హోళ్లను పూర్తిచేయాలని అన్నారు. అనంతరం కాచిగూడ చౌరాస్తానుంచి కాచిగూడ రైల్వేస్టేషన్ వరకు రోడ్డు అంతర్భాగంలో నిర్మించిన ట్రంక్ మెయిన్ మ్యాన్‌హోళ్లపై సీసీరోడ్డు, రోడ్డు డివైడర్‌లు నిర్మించడంతో వాటి గుర్తింపు కష్టతరంగా మారిందని అధికారులు ఎండీకి నివేదించారు. దీంతో కాచిగూడ నుంచి రైల్వేస్టేషన్ వరకు అధికారులతో కలిసి పర్యటించారు. సమీపంలోని షాపు యజమానులతో మ్యాన్‌హోళ్ల వివరాలను అడిగి, ఏయే ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల నిర్మాణం జరిగిందో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించారు. తీసుకున్న సమాచారంతో మ్యాన్‌హోళ్లను గుర్తించి డీ-సిల్టింగ్ పనులు చేపట్టి.. అంబర్‌పేట్ ఎస్టీపీకి అనుసంధానం చేయాలని అధికారులకు ఎండీ ఆదేశించారు. బషీర్ బాగ్ వద్ద మిగిలిన 200 మీటర్ల టన్నెలింగ్ పనులు ఆగస్టులో మొదలుపెట్టాలని ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి సూచించారు. పనులు జరిగే సమయంలో రక్షణ చర్యలు పాటించాలని, వర్షాకాలం నేపథ్యంలో పనులు జరిగే ప్రాంతంలో బారికేడ్‌లు ఉండేలాగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, ప్రాజెక్టు జీఎం కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



**సీవరేజ్ టన్నెలింగ్ ప్రాజెక్టు(సీవర్ ట్రంక్ మెయిన్) స్వరూపం:**

జలమండలి జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి నింబోలి అడ్డా వరకు నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టులో రాజ్‌భవన్.. సచివాలయం నుంచి అబిడ్స్, హిమాయత్ నగర్, నారాయణ గూడా, బర్కత్ పురా, బాగ్ లింగం పల్లి ప్రాంతాల్లోని మురుగు నీటిని నాలాలో కలవకుండా అంబర్ పేట్ ఎస్టీపీకి మళ్లించడానికి దాదాపు 5 కిలోమీటర్ల 1800 ఎంఎమ్ డయా భారీ పైప్ లైన్ నిర్మించాలని ప్రణాళికలు రచించింది. ఈ పైప్ లైన్ జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి నింబోలి అడ్డా అక్కడి నుంచి అంబర్ పేట్ వరకు పైప్ లైన్ విస్తరణ పనులకు పూనుకుంది. కాగా రద్దీగా ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ఈ పైప్ లైన్ అండర్ గ్రౌండ్ టన్నెలింగ్ ద్వారా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. అలా 2007 అండర్ గ్రౌండ్ టన్నెలింగ్ పనులు ప్రారంభించి ఇప్పటివరకు 4.4 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ పనులు పూర్తి చేసింది. అయితే చాలా ప్రాంతాల్లో భూగర్భంలో పరుపుబండ తేలడంతో టన్నెలింగ్ పనులు ముందుకు సాగక ఆలస్యం కావడం.. ప్రాజెక్ట్ వ్యయం పెరిగి సదరు ఏజెన్సీ అలాగే వదిలేసింది.ఈ ప్రాజెక్టు మిగిలిన 0.35 కిలోమీటర్లు పూర్తి చేస్తే జలమండలి ఓ అండ్ ఎం 4, 5, 6 ప్రాంతాల్లోని రాజ్ భవన్, సచివాలయం, అబిడ్స్, హిమాయత్ నగర్, నారాయణ గూడా, బర్కత్ పురా, బాగ్ లింగంపల్లి తదితర మురుగును నాలాకు చేరకుండా అంబర్ పేట్ ఎస్టీపీకి మళ్లించి శుద్ధి చేసే వెసులుబాటు ఉంటుంది. అలాగే మురుగు పొంగి రోడ్లపైకి రాకుండా కట్టడి చెయ్యవచ్చు. అలాగే తరుచూ ఎంసీసీకి వచ్చే సీవరేజ్ ఫిర్యాదులూ తగ్గే అవకాశం ఉంది.



## రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగకు 20 కోట్లు నిధులు మంజూరు

**మంత్రి కొండా సురేఖ**

**ఈ నెల 26న గోల్కొండలో బోనాల పండుగ ప్రారంభం**

వరంగల్ జూన్ 10, (ప్రభాత ఉదయం బ్యూరో)బీరాష్ట్ర ప్రభుత్వం ఆషాడమాసంలో నిర్వహించే బోనాల పండుగకు 20 కోట్లు విడుదల చేసిందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు .జూన్ 26న తొలి బోనం గోల్కొండలో ప్రారంభమవుతుందని, అలాగే బల్కంపేట ఉజ్జయిని మహంకాళి లాల్ దర్వాజా బోనాలతో పాటు రంగం రొట్టెల ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. నూతన దేవాలయాలకు మరో రెండు కోట్లు నిధులు ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ఏడాదిలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని సమీక్షా సమావేశంలో అధికారులను మంత్రి ఆదేశించారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**ఎంపీ డా. కడియం కావ్య**

**సమీక్షా సమావేశానికి ముందు ఆస్పత్రి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎంపీ**

**ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించిన ఎంపీ**

**ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ**

వరంగల్ జూన్ 10 ( ప్రభాత ఉదయం బ్యూరో )బీవరంగల్ నగరంలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి అభివృద్ధి కమీటీ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి ,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. సమీక్ష సమావేశానికి ముందు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆసుపత్రిలోని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్యసేవలు, గదులతోపాటు ల్యాబ్ లు, పలు విభాగాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఐపీ, ఓపీ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలన్నారు. పలువురు గర్భిణులు, బాలింతలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... 16 సంవత్సరాల తరువాత మొదటిసారి కాంగ్రెస్ పాలనలోనే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. అత్యవసర మందులు, బ్లడ్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపర్చాలని, తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని తెలియజేసారు. పేషెంట్లకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ క్రికెట్ టీం విజయం

వరంగల్ జూన్ 10,( ప్రభాత ఉదయం బ్యూరో) ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ హనుమకొండలోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించబడుతుంది. అందులో భాగంగా మంగళవారం వరంగల్ జట్టుపై మహబూబాబాద్ టీం విజయం సాధించింది.మొదట బ్యాటింగ్ చేసిన మహబూబాబాద్ టీం 206 పరుగులు చేయగా, బ్యాటింగ్ చేసిన వరంగల్ టీం 199 పరుగులకే ఆల్ అవుట్ అయింది. దేనితో 7 పరుగుల తేడాతో వరంగల్ ఓడిపోయింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ టీం విజయం సాధించడంతో కోచ్ మెతుకు కుమార్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.



## సాగు భూములపై అటవీ శాఖ దౌర్జన్యాలు మానుకోవాలి

**రోజు రోజుకు రైతులపైన అటవీ శాఖ రౌడీయిజం పెరుగుతున్నది.**

**రైతులపై ఫారెస్ట్ శాఖను ఉసిగొల్పి సంబరపడుతున్న బీజేపీ, మోడీ ప్రభుత్వం.**

**వ్యవసాయానికి అడ్డువస్తే పోరాటం తప్పదు.**

**సంకె రవి తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్షుడు**

చెన్నూర్, జూన్ 10. (ప్రభాత ఉదయం) : తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపైన అటవీశాఖ అధికారుల వేధింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి, అర్జునగుట్ట, గ్రామాల్లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఏండ్ల తరబడి వ్యవసాయం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్న రైతుల పైన అటవీశాఖ అత్యుత్సాహాన్ని చూపిస్తు రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కేంద్రంలోని బిజెపి,మోడీ ప్రభుత్వం అటవీ భూములంటు సాగు భూములపై ఆధారపడి జీవిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం, ట్రాక్టర్లను గుంజుకపోవడం, రైతులను బలవంతంగా వెళ్లగొట్టి రైతుల పొట్ట కొట్టి ఆకలి చావులకు గురయ్యే విధంగా చేస్తున్నది. బీజేపీ, మోడీ ప్రభుత్వం ఇకనైనా తమ బుద్ధి మానుకొని భూమిపై ఆధారపడి జీవిస్తున్న వారిపై దౌర్జన్యాలు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్నాము. వ్యవసాయ భూములను నిరుపేద రైతులు వ్యవసాయం చేసుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, అటవీ అధికారుల చెర నుండి దేశానికి అన్నం పెట్టే రైతులను కాపాడాలని అన్నారు. ఈ సమావేశంలో మత్స్య కార్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోడంకి చందు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం,గ్రామ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పైడిపల్లి సమ్మయ్య, రామటెంకి వెంకటి, రైతులు కావిరి రాజమల్లు, నాయకులు పర్ష వేణి శంకరయ్య, దుర్గం రవికుమార్, శనిగారపు లక్ష్మి, దుర్గం మొండక్క, దాదా మా బానయ్య, ముంజం పోషమల్లు, రావుల కోసం, కొండగొర్ల రోషం పాల్గొన్నారు.



## చెన్నూరులో భూ కబ్జాదారుల ఆగడాలు

**అమాయక ప్రజలే లక్ష్యంగా ఆక్రమణలు**

**చూసి చూడనట్లు అధికారుల వ్యవహారం**

చెన్నూర్, జూన్ 10. (ప్రభాత ఉదయం): చెన్నూరు పట్టణ కేంద్రంలో భూ కబ్జాదారుల ఆగడాలకు హద్దు లేకుండా పోతుంది. అమాయక ప్రజలే లక్ష్యంగా చేసుకొని వారి స్థలాలపై కన్నేసి ఎలాగైనా కబ్జాలు చేయాలనే పంథాలతో అధికారుల సహకారంతో పట్టణానికి చెందిన ఓ అధికారపార్టీ నాయకుడు తన సహచరులతో బృందంగా ఏర్పడి తప్పుడు పత్రాలు సృష్టిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతుండగా, సోమవారం రోజున రాత్రి వేళ సైతం పట్టణానికి చెందిన బాసింగాల భద్రయ్యకు చెందిన స్థలంలో హద్దులుగా ఏర్పాటు చేసిన పోల్లను తొలగించారు. పట్టణంలోని అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి తన సహచరుల ద్వారా తన స్థలాన్ని కబ్జా చేసేందుకు తప్పుడు పత్రాలు సృష్టించి తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు భాదితుడు భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడు నెలల్లో తాను ఏర్పాటు చేసుకున్న హద్దులను తొలగించడం ఇది మూడో సారి కాగా, వారిపై పిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదంటూ వాపోయారు. ఇప్పటికైనా తన స్థలాన్ని కబ్జాకు ప్రయత్నం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పట్టణంలో తనలాంటి భాదితులకు భూ కబ్జాదారుల నుండి విముక్తి కల్పించాలని భద్రయ్య వేడుకుంటున్నారు. అయితే గతంలో ఇదే ముఠాకు చెందిన ఓ వ్యక్తి భూ కబ్జాల విషయంలో జిల్లాలోనే ఓ కీలక పోలీస్ అధికారి సహకారం తనకు ఉండంటూ బహిరంగ ప్రచారం చేయగా, విషయం తెలిసిన పోలీసులు అతనిని మందలించి వదిలేశారు. నేడు వారి ఆగడాలు పెరిగిపోతున్న వేళ అట్టి వ్యక్తి మాటలు నిజమేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర ప్రాంతాల్లో భూ కబ్జాలకు పాల్పడున్న వారిపై కఠిన చర్యలతో పాటు రౌడీ షీట్ లు సైతం ఓపెన్ చేస్తుండగా చెన్నూరులో సంబంధిత అధికారులు, పోలీసులు భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై ఎలాంటి చర్యలు చెప్పడతారో వేచి చూడాలి మరి.

## ఏవీఎస్ రెడ్డి కాలనీలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పర్యటన

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మానస హిల్స్ సమీపంలో గల ఏవీఎస్ రెడ్డి కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పర్యటించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన ఏవీఎస్రెడ్డి కాలనీ లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీలో రోడ్లు వేయాలని, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏవీఎస్ రెడ్డి కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. సంవత్సరాల తరబడి ఇక్కడ నివసిస్తున్నామని తమకు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం బాధాకరమన్నారు. తమ ఇళ్ల పరిసరాలలో అదనపు గదులు నిర్మించుకుంటుంటే రెవె.న్యూ అధికారులు కూల్చివేసు బిబిన్నారని, అలా జరుగకుండ చూడాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసుకున్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని సమయం నుంచి కొండల్లో నివాసం ఉంటున్నామని, కుటుంబాలు పెద్దవిగా అవ్వడంతో ఉన్న ఇంటిపక్కన అదనపు గదులు నిర్మించుకుంటే కూడా తొలగిస్తున్నారని వాపోయారు. దానికి స్పందిం చన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, బస్తీలో అభివృద్ధి పనులు చేపట్టడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె.సౌభాగ్య, ఏవీఎస్ రెడ్డి కాలనీ కి చెందిన సంజీవ, స్థానిక నాయకులు బొక్క ప్రభాకర్రెడ్డి, రగడం పల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



ఏ వీ ఎస్ రెడ్డి కాలనీలో ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

### ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

### ప్రతినెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి.. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం) ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, భూ సమస్యలు, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో దళితలపై అణిచివేత, అసమానత్వం,అట్రాసిటీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో కమిషన్ నిరంతరం పనిచేస్తోందని ఛైర్మన్ వెల్లడించారు. జిల్లాలో పెండింగ్ గా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు.అన్ని రకాల పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రెండు గ్లాస్ ల పద్ధతి, కుల వివక్ష ఉన్నందున విచారం వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీలపై దాడుల నివారణకు ప్రతీ నెల చివర శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. అందుకు ఎస్ఐలు, తహసీల్దార్లు సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రత్యేకంగా రాయపురం గ్రామంలో వివక్ష ఎక్కువగా ఉన్నందున ఆర్డీఓ,డీఎస్పీ లు చొరవ చూపి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం,రాజీవ్ యువ వికాసం పథకాలలో ఎస్సీ,ఎస్టీ కోటా పూర్తి స్థాయిలో ఖచ్చితంగా అమలు పరచాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా వారికే కేటాయించాలని, నిధులు పక్కదారి పడకుండా చూడాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎథనాల్ ఫ్యాక్టరీ ఘటనపై నివేదికను కమిషన్‌కు సమర్పించాలని, ఎవరికీ ఆన్యాయం జరగకూడదని ఆదేశించారు. ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని, కులాంతర వివాహాలు, అంబేద్కర్ విద్యా తదితర పథకాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా ఎస్సీ,ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డి.వి.యం.సి)వెంటనే ఏర్పాటు చేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ... జిల్లాలో ఎస్సీ , ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, నష్టపరిహారం చెల్లింపులు, రెసిడెన్షియల్ పాఠశాలల వివరాలు వంటి జిల్లా ప్రొఫైల్‌ను కలెక్టర్ వివరించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు 85 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.కులాంతర వివాహాల క్రింద మొత్తం 59 దరఖాస్తులు అందగా,6 జంటలకు రూ.15 లక్షల ప్రోత్సాహకాన్ని అందించామని తెలిపారు. నిధులు వచ్చిన వెంటనే మిగతా వారికి ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టి కోటా ప్రకారం మంజూరు చేయాలని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ,విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని,ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, సెప్టెంబరు 2023 నుండి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 62 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా,వాటిలో 19 కేసులు విచారణలో ఉన్నాయని,మిగతా కేసులకు చార్జ్‌షీట్ వేసినట్లు తెలిపారు.ఈ కేసుల్లో ఒకటిలో నిందితులకు శిక్ష విధించబడినట్టు పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో 32 కేసులకు సంబంధించి రూ.38.75 లక్షల నష్టపరిహారం బాధితులకు చెల్లించినట్లు తెలిపారు. విచారణలో ఉన్న కేసులన్నింటిపై నెలలోపే పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ్ రావు,కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,నీలా దేవి, రాంబాబు నాయక్,రెణికుంట్ల ప్రవీణ్, ఆర్డీఓ అలివేలు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రమేష్ బాబు, డిఎస్పీ మొగలయ్య,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,కుల సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీజోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం)శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తొలగి, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రభుత్వానికి శక్తి,సామర్థ్యం కలగాలని ప్రార్థించిన్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య,కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ,కుశ్రం నీలా దేవి,రాంబాబు నాయక్, రెణికుంట్ల ప్రవీణ్ లతో కలిసి అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.ఈ సందర్బంగా విఘ్నేశ్వర పూజ కూడా నిర్వహించారు.అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, భారతదేశంలోని అత్యంత పవిత్రమైన ఐదవ శక్తిపీఠంగా ప్రసిద్ధి చెందిన శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించికున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమై,అందరూ సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేవిధంగా అనుకూల పరిస్థితులు ఏర్పడాలని, అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు సమర్థంగా చేరేలా ప్రభుత్వం ధృడనిశ్చయంతో ముందుకెళ్లాలని తల్లిని ప్రార్థించామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అలివేలు,డిఎస్పీ మొగలయ్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఈ.ఓ పురేందర్, అలంపూర్ తహసీల్దార్ మంజుల, స్థానిక అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




## పేద ప్రజలకు ఉచిత క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందించవలసిన విషయమే

### బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఘంటా రవికుమార్

వరంగల్ జూన్ 10, (ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ నగరంలో పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో 21వ డివిజన్ ఎల్ బి నగర్ లో వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాస్ నిర్వహణలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం , కంటి పరీక్షలు హెచ్ఆర్ బి కే భానుప్రకాష్ ఇండియన్ క్లాసికల్ యాక్టివేషన్ అండ్ నేచురపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎల్బీనగర్ పేద ప్రజలు నివసించే స్లమ్ ఏరియాలో ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయమే అన్నారు. వాటికి సహకరించిన వాసన్ ఐ కేర్ హెచ్. ఆర్. బి.కే. భానుప్రకాష్ ఇలాంటివి ఇంకా నిర్వహించి పేద ప్రజలకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గోషికొండ సుధాకర్, గోరంట్ల రాజు, ఆకెన వెంకటేశ్వర్లు, బైరి మురళీకృష్ణ, కోమాకుల నాగరాజు, బింగి మహేష్, స్వర్గం దశరథం, గాదె ప్రభాకర్ ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రతన్ నోముల, కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి, కోట సతీష్, కందుకూరి శ్రీనివాస్, గాదే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి

### ఏ ఐ ఎఫ్ డి ఎస్ జాతీయ నిర్మాణ బాధ్యులు మద్దికాయల అశోక్ ఓంకార్

వరంగల్ జూన్ 10, (ప్రభాత ఉదయం బ్యూరో) అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ (ఏ ఐ ఎఫ్ డి ఎస్) రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతుల ఉపాధ్యాయులుగా ఏఐఎఫ్ డిఎస్ జాతీయ నిర్మాణ బాధ్యులు మద్దికాయల అశోక్ ఓంకార్ బోధించారు. ఈ సందర్భంగా అశోక్ ఓంకర్ మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి వ్యక్తిగత వాదమైన మనువాదాన్నీ,విద్య కషాయికారణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుందని, బిజెపి మనువాద మత చాందస భావాలను వ్యతిరేకిస్తూ శాస్త్ర విద్యా విధానం కావాలని ప్రవేట్ యూనివర్సిటీల బిల్లులకు వ్యతిరేకంగా ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సంక్షోభం నుండి రాష్ట్రం బయటపడడానికి సరైన విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక ఆలోచన, అనాలోచిత చర్యలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న 17 యూనివర్సిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులుగా స్కిల్ యునివర్సిటీ అనీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ




అని కొన్ని పొంతనలేని చర్యలు చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఫీజు రింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ ల నిధులు 8 వేల కోట్లు బకాయిలు 3సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదనపు చెందుతున్నారు. 12 ఎస్సి గురుకులాల జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్నీ వెనక్కి తీసుకోవాలని, అదేవిధంగా ఇంజనీరింగ్ ఫీజులు పెంచే ఆలోచన విధానాన్ని మానుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగా సమస్యల పరిష్కరణకై పెద్దపీట వేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వంలో విఫలమైన కేజీ టు పీజీ విద్యా విధానంతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది కొరతను భర్తీ చేసి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలనీ ప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని సమరశీల పోరాటాల నిర్మించాలని వారు అన్నారు. ఈ శిక్షణతరగతులకు ప్రిన్సిపాల్ గా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన గడ్డం నాగార్జున నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మలోతు జబ్బర్ నాయక్,జాతీయ కమిటీ సభ్యులు డక్క కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు టె%శీ%కటి కుమార్, గడ్డం శ్రీకాంత్, హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ రాష్ట్ర నాయకులు మార్త నాగరాజు, పోలబోయిన రాజు, సాయిరాం రెడ్డి, కీర్తన, వేణు తదితరు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ సీనియర్ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు

## పేదల పక్షాన శతాబ్ద కాలంగా పోరాడుతున్న పార్టీ సీపీఐ

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : పేదల పక్షాన శతాబ్ద కాలం నుంచి పోరాడుతున్న పార్టీ సీపీఐ పార్టీ అని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు అన్నారు. మం గళవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఎర్రబోడ లో జరిగిన సీపీఐ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వామపక్ష అర్బన్ నక్సలైట్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన వారిని చంపుతున్నారన్నారు. మావోయిస్తులతో శాంతి చర్చలు జరపాలని కోరారు. రాజేంద్రనగర్ మండలంలో అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రం గారెడ్డి జిల్లా సమితి సభ్యులు ఎండీ రియాజ్, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి నర్సింహ్మారెడ్డి లు పాల్గొన్నారు.

**ఎర్రబోడ కమిటీ కార్యదర్శిగా కె. పాండు :**

ఎర్రబోడ సీపీఐ కార్యదర్శిగా కె. పాండు ను నియమించారు. సహాయ కార్యదర్శులుగా మౌనిక, ఉర్మిళ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యాలయ కార్యదర్శి జి.సత్యం, మె గులయ్య, క్రిష్ణ, బుజ్జి, ఉపేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన రాష్ట్ర డిప్యూటీ ఎలక్టోరల్ ఆఫీసర్ హరి సింగ్

## రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను మంగళవారం %×% రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ హరిసింగ్ సందర్శించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రి గదులను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా హరిసింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం లు, బ్యాలెట్ యం త్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ కు సీల్ వేయించారు. ఈ కార్యక్రమంలో రాజేం ద్రనగర్ అర్డీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ బి.రాములు, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీదర్, బీఎస్పీ నాయకుడు ఆదిరాల శ్రీనివాస్, ఎంఐఎం నాయకుడు తాహేర్, సీపీఐ నుంచి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



జి. రవి కిరణ్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఆయన మిత్రులు

## ఘనంగా కుసుమ హరనాథ బాబా మందిరం కమిటీ సభ్యులు జి. రవి కిరణ్ గౌడ్ జన్మదిన వేడుకలు

బుద్వేల్, జూన్ 10(ప్రభాత ఉదయం): బుద్వేల్ శ్రీ రాధాకృష్ణ , శ్రీ సీతారామ సమేత కుసుమ హరనాథ బాబా మందిరం కమిటీ సభ్యులు జి.రవి కిరణ్ గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయన కు మిత్రులు, పెద్దలు కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. కేకే కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కె . శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఎం . రమేష్ గౌడ్, ఎస్ కె నజీర్, ఎస్ వెంకటేష్, జి . హరికిరణ్ గౌడ్, ఎం నిరంజన్ గౌడ్, బి రత్నయ చారి, గాలి వెంకటేష్ , నరేష్ గౌడ్ , దానం అనుమంతు, చందర్ నాయక్, సాయి , దుర్గా సాయి, నాయిని శ్రీకాంత్, నాయిని తాయారు తదితరులు పాల్గోన్నారు.

## మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ ప్రేమావతిపేట్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బండి నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తన పుట్టిన రోజు సందర్భంగా ప్రేమావతిపేట ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటుతున్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ పి. మల్లేష్ యాదవ్ ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, బండి నరోత్తం రెడ్డి, డి.సత్యనారాయణ ముదిరాజ్, గొరిగే రాజు పహిల్వాన్, కె. కిరణ్ చారి తదితరులు

**అభినందనలు తెలిపిన నాయకులు**

బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పి మల్లేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా పలువురు నాయకులు ఆయన నివాసంలో మల్లేష్ యాదవ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు శివరాంపల్లి, రాజేంద్రనగర్, కిస్మత్ పూర్, నార్సింగిలలో

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/బండ్లగూడ/నార్సింగి, జూన్ 10(ప్రభాత ఉదయం) శివరాంపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 9:30 నుండి 12:30 వరకు శివరాంపల్లి, నేషనల్ పోలీస్ అకాడమీ, వీకర్ సెక్షన్ కాలనీ, మణికంఠ కాలనీ, రెడ్డి కాలనీ, హసన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 12:30 వరకు హసన్ నగర్, బాబా నగర్, ఇందిరానగర్, ఎన్టీఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 12:30 వరకు బాబా నగర్, హసన్ నగర్, పహడి, ఎన్టీఆర్ నగర్, అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు.



**రాజేంద్రనగర్ లో..**

రాజేంద్రనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం 9:30 నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతా లైన అక్బర్ హిల్స్, బన్సీలాల్ నగర్, బుద్వేల్, చైతన్య విలాస్ కాలనీ, చింతల్ మెట్, చింతల్ మెట్ టవర్స్, దర్గా కలేజ్ ఖాన్ గూడ, ఫోర్ట్ వ్యూ కాలనీ, గాంధీనగర్, గోల్డెన్ హిట్స్ కాలనీ, హ్యాపీ హోమ్స్ కాలనీ, హెచ్ వి నెట్ మీటర్స్, హెచ్ వి ఉప్పరపల్లి, ఇమాద్ నగర్, జలాల్ బాబా నగర్, జన చైతన్య హైట్స్, జన చైతన్య ఫేస్ త్రీ, శివరాంపల్లి, ఇస్మత్పూర్, మణికంఠ కాలనీ, ఎంఎం పహడి, మహమ్మద బాఘ్, ఎంబీఏ, దళిత బస్తి, ఓల్డ్ విలేజ్ బుద్వేల్, రాఘవేంద్ర కాలనీ, రాజేంద్రనగర్, సాయిబాబా కాలనీ, శ్రీదేవి కాలనీ, సులేమాన్ నగర్, ఫోర్ట్ వ్యూ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బన్సిలాల్ నగర్, బుద్వేల్ ,చైతన్య విలాస్ కాలనీ చింతల్ మెట్ టవర్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్, ఎస్ ఎం ఎంక్లేవ్, సీఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కృతి విల్లాస్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు కిస్మత్పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు కిస్మత్ పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, శివ సాయి కాలనీ, బాబమ్మ కాలనీ, మైత్రి కాలనీ, వినాయక నగర్, మారుతి కాలనీ, ఎస్సీ బస్తి, శ్రీ కృష్ణ కాలనీ, విల్లా గ్రీన్, ఆధ్యా విల్లాస్, ఆన్ ఎక్స్ విల్లాస్, గృహ శిల్పి, గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్ ప్రాంతాలలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు.

**నార్సింగి లో...**

నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం 10:00 నుండి 10:30 వరకు పీజీ కాలేజ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన, ఇవేవీ కాలనీ, పైనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వివేకానంద విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 10:00 నుండి 10:30 వరకు వివేకానంద నగర్ కాలనీ, నార్సింగి గ్రామం, నార్సింగి హైట్స్, క్యూబా కాలనీ, కోకాపేట్ విద్యుత్ లీడర్ పరిధిలో సాయంత్రం 4:30 నుండి 5 గంటల వరకు బాబు ఖాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన 20050 స్వేర్ యాడ్స్, గోల్డెన్ మెయిల్, బాబు ఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్ఫ్రా టెక్ విల్లాస్, దంతు స్వీట్ హౌస్, ఇబ్రహీంబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర వరకు ఉస్మాన్సాగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన రాఘవేంద్ర, ఇబ్రహీం బాగ్, నార్సింగి రోడ్డు, తారామతి బారాదారి ప్రధాన రహదారి, వాసవి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైయస్సార్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, భాషా కాలనీ, అలిజాపూర్, ఏవివి కాలనీ, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఇతర సమాచారం కోసం అసిస్టెంట్ ఇంజనీర్ 87124 69560, ఫీజ్ ఆఫ్ కాల్ 8712469580 (నార్సింగి ప్రాంతంలో) సరఫరాలో ఇబ్బందులు ఉంటే ఫోన్ చేయండి అని ఏ ఈ మణికంఠ తెలిపారు.



డాక్టర్ వేము వందనం ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మారక జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ వేము వందనంకు అభినందనలు

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ బవానీ కాలనీ నివాసి, కవి, రచయిత , నటుడు, సాహిత్య కళాభూషన్ డాక్టర్ వేము వందనం కు పుడమి సాహితీ వేధిక 2025 సంవత్సరానికి గాను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మారక జాతీయ పురస్కారాన్ని అందజేయడం సం తోషకరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. మంగళవారం బవానీ కాలనీలోని కిడ్జీ ప్లే స్కూల్ ను ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేము వం దనం తనకు అవార్డు గురిచి ఎమ్మెల్యే కు చెప్పడంతో ఆయన వేము వందనంకు అభినందనలు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉద్యోగిగా డాక్టర్ వేము వందనం మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బవానీ కాలనీ సంక్షేమ సం ఘం అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్, కిడ్డీ ప్లే స్కూల్ డైరెక్టర్ సాదిక్, ప్రిన్సిపాల్ అయేషా తదితరులు పాల్గొన్నారు.

**విద్యా సంస్థలకు పూర్తి తోడ్పాటు అందిస్తా : ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**

విద్యా సంస్థల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం భవానీ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జీ ప్లే స్కూల్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులు భగవంతునితో సమానమన్నారు. అందుకే గురు బ్రహ్మ, గురు విష్ణు గురు దేవో మహేశ్వరా, గురు సాక్షాత్ పరబ్రహ్మ అని పెద్దలు చెప్పారన్నారన్నారు. భవానీ కాలనీ లో గల కిడ్జీ ప్లే స్కూల్ కు ఎల్లవేళల తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు.



నేతాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేస్తున్న నవ యవ యువజన సంఘం నాయకులు

## "నేతాజీ నగర్ పాఠశాలలో పచ్చధనం పరిశుభ్రత కార్యక్రమం

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నవ యువ యువజన సంఘం ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల గ్రౌండ్ ను శుభ్రం చేసి విద్యార్థులు అడుకోవడానికి వీలుగా చదును చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత మాట్లాడుతూ, నవయువ యువజన సంఘం కు చెందిన కొంపల్లి జగదీశ్ ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాల మైదానాన్ని శుభ్రం చేయించడం సంతోషకరమన్నారు. పాఠశాలలో బోరు కావాలని, సరైన బాత్రూమ్లు లేవన్నారు. బయట నుంచి డ్రైనేజీ నీరు పాఠశాల మైదానంలోకి వస్తుందని అలా రాకుండ చూడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యయుడు మహేశ్వర్, నవ యువ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్వ కుమార స్వామీ, ఉపాధ్యక్షుడు కొంపల్లి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ప్రాణాలతో

# చెలగాటం ఆడొద్దు

### గ్రామాన్ని సందర్శించడానికి అవకాశం ఇవ్వకపోతే చలో పెద్ద ధన్వాడ కార్యక్రమానికి పిలుపునిస్తాం..

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం) రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రాణాంతక ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని అన్ని రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాలు పరిశ్రమ ప్రభావిత గ్రామాల రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ పర్యావరణానికి ప్రజల ప్రాణాలకు సాగు భూములకు మూగ జీవాలకు తీవ్ర హాని చేసే ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొదటి నుంచి ప్రభుత్వం,/పోలీసులు ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు పరిశ్రమ ఏర్పాటును అది నుండి ముక్త కంఠంతో రైతులు వ్యతిరేకించారని జిల్లా అధికార యంత్రాంగం సమక్షంలో యిదే విషయాన్ని రైతులు అనేక సందర్భాల్లో స్పష్టం చేశారని అన్నారు. రైతుల ప్రాణాలతో భవిష్యత్ తరాల జీవితాలను అంధకారంలో నెట్టే ప్రయత్నం చేయవద్దని అన్నారు. జైలుకు వెళ్లిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు రాజకీయ పార్టీలను ప్రజా సంఘాల నాయకులను గ్రామానికి కూడా వెళ్ళనివ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. గ్రామాన్ని సందర్శించేందుకు అనుమతించకపోతే అఖిలపక్ష పార్టీలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో పెద్ద ధన్వాడ కార్యక్రమానికి పిలుపునిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఇక్బాల్ పాషా మాట్లాడుతూ రైతులు ప్రజలు పనులన్నీ వదులుకొని తమ పిల్లల కోసం ఈ పోరాటంలో పాల్గొంటున్నారని తెలిపారు రైతులు పరిశ్రమ ఏర్పాటు వల్ల వచ్చే నష్టాలను మిగతా ప్రాంతాలలో కూడా అధ్యయనం చేసిన తర్వాతే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గ్రామలలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని రైతులు ప్రాణాలను గుప్పెటలో పెట్టుకొని బ్రతుకుతున్నారని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ రైతులపై ప్రైవేటు బౌన్సర్లతో దాడులు చేయించి వారినే జైలులో పెట్టిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.చివరికి రైతుల కుటుంబాలను పరామర్శించడానికి వెళుతున్న రాజకీయ పార్టీలు సామాజిక ప్రజా సంఘాల నాయకులను నిర్బందం లోకి తీసుకోవడాన్ని చూస్తుంటే ఇది ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ గుర్తుకు తెస్తున్నదని, రైతులను పోలీసులు ఉగ్రవాదులలాగా చూస్తున్నారని అన్నారు. బాధిత రైతులు మాట్లాడుతూ అనేక నెలలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పట్టించుకోలేదని కంపెనీ యాజమాన్యమే మాపై దాడులకు పాల్పడిందని దళిత మహిళ మరియమ్మ పై కంపెనీ వారు దాడి చేశారని తెలిపారు. సంఘటన జరిగిన తర్వాత గ్రామంలో స్వేచ్ఛగా ఉండలేకపోతున్నామని పోలీసులు మఫ్టిలో వచ్చి వీధుల్లో తిరుగుతుంటే కళ్ళలో నీళ్ళు వస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ఆర్ కృష్ణయ్య కులాల మధ్య కొట్లాటగా మారుస్తున్నారని, ఇది కులాల మధ్య పోరాటం కాదని కార్పోరేట్ శక్తులకు రైతులకు మధ్య జరుగుతున్న సంఘర్షణ అని అన్నారు. క్రిష్ణయ్య ఉద్యమాలు చేసిది బడుగుల కోసమ లేకపోతే తన బందువులకు లబ్ధి చేకూర్చడం కోసమా అని ప్రశ్నించారు. బీసీ ల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టే ఆర్ కృష్ణయ్య కు బీసీలు ఐక్యంగా ఉండి బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు రహమతుల్ల, బహుజన రాజ్య సమితి నాయకులు వినోద్, బీఆర్ఎస్ నాయకులు టవర్ మక్బూల్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ, ఉప్పేరు నరసింహ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి శంకర ప్రభాకర్, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతీక్ ఉర్ రహమాన్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుభాన్, హమాలి సంఘం అధ్యక్షులు రంగన్న భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు పాంటన్న బాధిత గ్రామాల రైతులు అలెగ్జాండర్, వీరన్న గౌడ్, శ్యాం ప్రసాద్, చిన్న రంగన్న, సామేలు, మోషన్న, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి కొండ్రు పుష్ప లీల



సానెం శ్రీనివాస్ గౌడ్



ఎ సదాలక్ష్మి

## పీసీసీ కార్యవర్గంలో రాజేంద్రనగర్ సర్కిల్‌కు మూడు పదవులు

బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సోమవారం ప్రకటించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులలో రాజేంద్రనగర్ సర్కిల్ కు మూడు పదవులు లభించాయి. మాజీ మంత్రిగా పనిచేసి, ప్రస్తుతం రాజేంద్రనగర్ సర్కిల్ సన్ రైస్ కాలనీలో నివాసం ఉంటున్న కొండ్రు పుష్పలీల ను టీ పీసీసీ ఉపాధ్యక్షురాలుగా నియమించారు. కాటేదాన్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సానెం శ్రీనివాస్ గౌడ్ తో పాటు మైలార్దేవుపల్లి ఉడంగడ్డ నివాసి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఉన్న ఎ.సదాలక్ష్మి లను టీ పీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికీ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. తమ పై నమ్మకం ఉంచి పార్టీ పదవులను అప్పగించిన పార్టీ అధిష్టానానికి దన్యవాదాలు తెలియజేశారు.

# వృద్ధ దంపతుల హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

### హత్య చేసింది వారి వద్ద పనిచేసిన డ్రైవర్.. అవమానించి పనిలో నుంచి తీసివేసినందుకే హత్య చేశానని ఒప్పుకున్న నిందితుడు


బుద్వేల్, జూన్10(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ జన చైతన్య ఫేజ్ 2 లో ఈ నెల 5వ తేదీన జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసును పోలీసులు చేదించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ప్రత్యేక పర్యవేక్షణలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ఎస్ఓటీ, సీసీఎస్, రాజేంద్రనగర్ పోలీసుల ఆధ్వర్యంలో 6 టీమ్ లను ఏర్పాటు చేసి నాలుగు రోజులలో నిందితులను అరెస్ట్ చేశారు. వృద్ధ దంపతులను వారి వద్ద ఎనిమిది నెలల క్రితం వరకు డ్రైవర్ గా పనిచేసిన వ్యక్తి మరొకరి సహాయంతో హత్య చేసాడని నిర్ధారించారు. వివరాలను మంగళవారం రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన షేక్ అబ్దుల్లా అబ్దుల్ హమీద్, విశ్రాంత లెక్చరర్ ఉమ్మాతుర్ రఫాయి రిజ్వాన లు భార్యభర్తలు. వీరు నగరంలోని రెడ్ హిల్స్ లో నివాసం ఉండే వారు. వీరికి నలుగురు సంతానం. అందరు విదేశాలలో ఉంటున్నారు. పదవీ విరమణ పొందిన అనంతరం షేక్ అబ్దుల్లా రాజేంద్రనగర్ జన చైతన్య ఫేజ్ 2లో 500 గజాల స్థలం కొనుక్కుని ఐదంతస్థుల భవనం నిర్మాణం చేశాడు. మూడు సంవత్సరాల క్రితం వీరి వద్ద మెదక్ జిల్లా ఘనపూర్ మండలం, సుల్తాన్ పూర్ నివాసి, ఫలక్ నుమా లో ఉంటున్న మహ్మద్ షకీల్ సల్మాన్ (33) డ్రైవర్ గా పనిచేసాడు. జనచైతన్య ఫేజ్ -2లో నిర్మించే అపార్ట్మెంట్ కోసం బాగా పనిచేయించుకున్నాడు. ఎనిమిది నెలల క్రితం షేక్ అబ్దుల్లా మహ్మద్ షకీల్ సల్మాన్ ను అవమానించి పనిలోనుంచి తీసివేశాడు. తనతో పనిచేయించుకుని అవమానించడమే కాకుండ పనిలోనుంచి తీసివేయడంతో సల్మాన్ షేక్ అబ్దుల్లా పై కక్ష పెంచుకున్నాడు. ఎలాగైన అతన్ని హత్య చేయాలని బావించాడు. ఈ నేపథ్యంలో మెదక్ పట్టణానికి చెందిన తన పాత మిత్రుడు మహ్మద్ ముజీబుద్దీన్ (25) కు విషయం చెప్పాడు. తనతో పాటు వస్తే అంతకు ముందు నీ దగ్గర తీసుకున్న రూ. 37వేలు ఇచ్చేస్తానని నమ్మబలికాడు. అప్పటికే గేమింగ్ యాక్ట్ ద్వారా డబ్బులు పోగొట్టుకుని కష్టాల్లో ఉన్న మహ్మద్ ముజీబుద్దీన్ స్నేహితున్ని మాటలు నమ్మి అతని తో రావడానికి ఒప్పుకున్నాడు. అందులో బాగంగా ఈ నెల 4వ తేదీన మహ్మద్ షకీల్ సల్మాన్, మహ్మద్ ముజీబుద్దీన్లు షేక్ అబ్దుల్లా ను హత్య చేయడానికి రెడ్ హిల్స్ లోని వారి పాత ఇంటికి వెళ్లారు. అయితే అక్కడ షేక్ అబ్దుల్లా కుటుంబం లేదని, రాజేంద్రనగర్ జన చైతన్య ఫేజ్ - 2 కు మకాం మార్చారని స్థానికులు తెలుపడంతో అక్కడి నుంచి నేరుగా జన చైతన్య ఫేజ్ 2 లో నిర్మించిన ఇంటి వద్దకు వచ్చారు. ఇంట్లో వారు ఉన్నట్లు తెలుసుకుని తిరిగి వారి నివాసానికి వెళ్లిపోయారు.




వివరాలను వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్..

**ఈ నెల 5వ తేదీన సాయంత్రం 5గంటలకు :**

ఈ నెల 5వ తేదీన సాయంత్రం ఐదు గంటల సమయంలో మహ్మద్ షకీల్ సల్మాన్ ఆడవ్యక్తిగా బురఖా ధరించి, అతని స్నేహితుడు మహ్మద్ ముజీబుద్దీన్ నెత్తికి క్యాప్ దరించి ముఖానికి మాస్క్ పెట్టుకుని షేక్ అబ్దుల్లాకు చెందిన అపార్ట్మెంట్ వద్దకు వచ్చారు. అక్కడ కాపాల ఉన్న వాచ్మెన్ రాజేష్ తాపా తో తాము షేక్ అబ్దుల్లా కు తెలిసిన అలీ అని చెప్పారు. దాంతో వాచ్మెన్ తన ఫోన్ ద్వారా అలీ కుటుంబం వచ్చారని షేక్ అబ్దుల్లా కు చెప్పడంతో పైకి పం పించాలని చెప్పాడు. పైకి వెళ్లగానే లోపల గడియ పెట్టిన మహ్మద్ షకీల్ సల్మాన్ తాను తెచ్చుకున్న కత్తితో షేక్ అబ్దుల్లా ను విచక్షణ రహితంగా కడుపులో పొడిచి హత్య చేశాడు. ఆయన శబ్దానికి భార్య రిజ్వాన వచ్చి అడ్డు చెప్పడానికి ప్రయత్నించగా అమెను కత్తితో పొడిచి హత్య చేశాడు. ఆ తర్వాత మహ్మద్ ముజీబుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోగా, సల్మాన్ మాత్రం అక్కడే ఉండి.. షేక్ అబ్దుల్లా జేబులో ఉన్న ఐ ఫోను. రూ. 600లను తీసుకుని ఫోన్ లో సీసీ పుటేజీ ని లేకుండ చేసే యాప్ ఏమైన ఉందా అని చూస్తాడు. అదే ఫోన్ నుంచి వాచ్మెన్ కు ఫోన్ చేసి కూల్ డ్రింక్ తీసుకురమ్మని కోరాడు. వాచ్మెన్ దగ్గర డబ్బులు లేకపోవడంతో అతను కూల్ డ్రింక్ తీసుకురాడు. వాచ్మెన్ కూల్ డ్రింక్ తీసుకురావడానికి వెళితే సీసీ పుటేజీని మాయం చేయవచ్చు అని, డీవీఆర్ ను వెంట తీసుకువెళ్లవచ్చని సల్మాన్ అనుకుంటాడు. అది కుదరకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆ మరుసటి రోజు వాచ్మెన్ షేక్ అబ్దుల్లా రిజ్వాన ల హత్య ను చూసి స్థానికుల ద్వారా పోలీసులకు తెలుపడంతో రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. డీసీపీ చింతమనేని శ్రీనివాస్ పర్యవేక్షణలో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో, సీసీఎస్ ఇన్స్ పెక్టర్ ప్రశాం త్, డీఐ నవీన్, ఎస్ఐ కిషోర్ లతో పాటు మరికొందరు ఆరు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారం భించారు. సీసీ పుటేజీ లో లభించిన ఆధారాల ప్రకారం హత్య చేసిన వ్యక్తి పాతే డ్రైవర్ సల్మాన్ గా గుర్తించిన పోలీసులు సల్మాన్ తో పాటు అతనికి సహకరించిన ముజీబుద్దీన్ ను మెదక్ లో అరెస్ట్ చేశారు. వారి నుంచి ఒక కత్తి. రెండు సెల్ఫోన్లు. ఒక స్కూటీ, బుర్కా, బూట్లు, నల్లని బ్యాగ్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు మంగళవారం రిమాండ్ కు తరలించారు.



స్వాదీనం చేసుకున్న స్కూటీ, వస్తువులు



## తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా బండి రమేష్ నియామకంపై శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, జూన్ 10(ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) వైస్ ప్రెసిడెంట్ గా నియమించబడిన సందర్భంగా నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం బండి రమేష్ ను స్వయంగా కలుసుకుని శాలువాతో సన్మానించిన శేరి సతీష్ రెడ్డి, ఆయన చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. బండి రమేష్ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ, అత్యల్ప సమయంలోనే నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడం, ప్రజల పట్ల తక్కువ సమయంలోనే గొప్ప విశ్వాసాన్ని ఏర్పరచడం, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించి, తెలంగాణ పిసిసి అధిష్టానం వారు ఆయనను వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం ఎంతో అభినందనీయమైన విషయం అన్నారు. ప్రతి రోజూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమే కాదు, గతంలో నియోజకవర్గంలో పోటీ చేసిన ఇతర నాయకులు ఓటమి అనంతరం స్థానికంగా నిలదొక్కుకోలేకపోయారన్నారు. కానీ ఇక్కడ సమస్యలపై తిరుగుబాటు చేయడమే కాకుండా, బండి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవడంలో అభినందించదగినవారన్నారు. అయన చేసిన కృషిని, ప్రజలపై చూపిన ప్రేమ, పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎప్పటికప్పుడు దారి చూపారన్నారు. నియోజకవర్గంలో బండి రమేష్ స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై చేస్తున్న కృషి తో ప్రతిపక్షాలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాయని అన్నారు. ఇలాంటి సమయంలో బండి రమేష్ మరింత ఉన్నతమైన పదవులను పొందాలని, ఆయన నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. తన నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయాలని, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు, గొప్ప విజయాలు బండి రమేష్ కి అందాలని ఆశిస్తూ, ఆయనతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, మేకల మైకెల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, మార్కెట్ కమిటీ సభ్యులు ఫణీంద్ర కుమార్, మాజీ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## పేదల ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**

**పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల రిత్య ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు పెంచిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**గత ప్రభుత్వంలో లేని విధంగా ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి**

**సీఎంఆర్ఎఫ్ 32 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు**

వరంగల్ జూన్ 10 (ప్రభాత ఉదయం బ్యూరో) పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం సహాయనిధి వరం లాంటిదని,ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లావర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట మండల పరిధిలోని 32 మంది లబ్ధిదారులకు 14లక్షల 28 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నాగరాజు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందని,స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అనారోగ్యంతో చికిత్స పొంది మా కార్యాలయంలో ఇచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలను అతీతంగా అనారోగ్యానికి గురైన వారికి సహాయం అందిస్తున్నామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ఓసి ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు.విద్యా,వైద్యం సమాపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 1453 చెక్కులు సుమారు 6 కోట్ల 30 లక్షల రూపాయలు సుమారు 203 మందికి ఎల్ఓసి 4 కోట్ల 20 లక్షల 30వేల రూపాయల విలువ చెక్కులను పంపిణీ చేశామన్నారు. అలాగే మన ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలందరినీ హక్కును చేర్చుకుంటూ ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు రుణమాఫీ చేసి అలాగే మహిళలకు పెద్దపీట వేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు గొప్ప సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముందుకు వెళుతున్న తరుణంలో ప్రతిపక్షాలు ఓరువలేక పార్టీని నాయకులను బురదజల్లే ప్రయత్నం చేస్తూ వాళ్ళ ఉనికిని కాపాడుకునేందుకు విమర్శలు చేస్తున్నారని, ప్రజలెవరు వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని గతంలో కంటే మెరుగైన అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు నామీద చేసే దుష్ప్రచారాలు నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి,జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, యూత్ అధ్యక్షుడు భానుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ

# నాయకులు కార్యకర్తలలో నూతన ఉత్సాహం

**బండి రమేష్ ని పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు**

**కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుంది**

**బండి రమేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు**



కూకట్‌పల్లి, జూన్ 10(ప్రభాత ఉదయం) తెలంగాణ పిసిసి పార్టీ పదవుల్లో కార్యవర్గ విస్తరణలో కూకట్పల్లికి సమచితస్థానం లభించి%శీ%ది. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని పార్టీ ఉపాధ్యక్షుడిగా అధిష్టానం నియమించింది. ఈ మేరకు సోమవారం పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ కేసి వేణుగోపాల్ నుండి ఉత్తర్వులు వేలువడ్డాయి. దీంతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది. మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో నాయకులు రమేష్ ని కలిసి పుష్ప గుచ్చాలు, బొకేలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి నగరంలో ఒక్క ఎమ్మెల్యే లేకుండా పోయారు. దీంతో పార్టీ తరపున పోటీ చేసిన వారిని ఇన్చార్జిలుగా అధిష్టానం నియమించింది. దీంతో నియోజకవర్గాల్లో పార్టీకి కొంతమేర జోష్ వచ్చింది. కూకట్ పల్లి నుండి పోటీ చేసిన రమేష్ ని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులయ్యారు. నాటినుండి నిత్యం పార్టీకి, ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్య ఏదైనా ఎంత పెద్దదైనా పరిష్కరించేందుకు శక్తిమేర కృషి చేసారు. దీంతో ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క కూకట్ పల్లి నియోజకవర్గం నుంచే 20వేల ఓట్లు అధికంగా సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా రమేష్ పార్టీని అంటిపెట్టుకొని ఉన్న విధానం కార్యకర్తలు లకు అందుబాటులో ఉన్న తీరు సమస్యల పరిష్కారం కోసం ఆయన చూపే చొరవ నిజాయితీ, పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధానం అధిష్టానం దృష్టిలో పడింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో రమేష్ ని మాత్రమే పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించేలా చేసింది. దివంగత కాంగ్రెస్ నేత మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి మరణంతో ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో సరైన నాయకత్వం లేక పార్టీ శ్రేణులు పూర్తిగా డీలాపడ్డాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% కాంగ్రెస్ నాయకుల పై లెక్కకు మిక్కిలి కేసులు పెట్టి వేధించి పార్టీని పూర్తిగా బలహీనపరిచింది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పోరాటంతో మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో అధికారంలోకి రావడం మళ్లీ పార్టీ పునర్జీవం పొందినట్లయి%శీ%ది. నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రమేష్ ని కూకట్ పల్లి నియోజకవర్గ%శీ%లో పోటీలో దించారు. సీఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా రమేష్ ముందుండి పార్టీని నడిపిస్తున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ పిజెఆర్ ను మరిపించేలా రమేష్ ప్రజల కోసం, కార్యకర్తల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. రమేష్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అధిష్టానంతో పాటు నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు.




## బాలల సంక్షేమం అందరి బాధ్యత

**చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 1 0(ప్రభాత ఉదయం)బాలల సంక్షేమం అందరి బాధ్యత అని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల అన్నారు. వడ్డేపల్లి మండలం కోయిలదీన్నే గ్రామంలో మంగళవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో బాలల సంక్షేమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శివలీల మాట్లాడుతూ బాలల సంక్షేమం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుందని, 24 గంటలు సేవలు అందించే ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ అని అన్నారు. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని ఆకాంక్షించారు. ఆడపిల్లలపై సోదరభావంతో ఉండాలని అన్నారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి వివరిస్తూ ఈ చ ట్టం బాలలకు రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. బాలల సమస్యల పరిష్కా రం కోసం డయల్ 100, 1098 నంబర్‌లకు ఫోన్ చేయాలని సూచించారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని, అలాంటి సమాచారం తమకు అందించాలని ఆమె కోరారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, మొబైల్ ఫోన్ వారి చేతికి ఇచ్చినట్లయితే దాని ద్వారా పిల్లలు చాలా ప్రమాదాలు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు గా ఎవరైనా పనిచేస్తున్న కూడా ఆ పిల్లలను రిస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచడం జరుగుతుందన్నారు. బాల కార్మిక నిషేధ చట్ట ప్రకారం పనిలో ఉంచుకున్న యజమాని మరియు తల్లిదండ్రులపై కేసు నమోదు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి స్ సూపర్వైసర్,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శి, స్కూల్ హెచ్ఎం, అంగనివాడి టీచర్స్,కైలాష్ ఎన్ జీ ఓజీఎస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## కానిస్టేబుల్ నుండీ హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి పొందిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10 (ప్రభాత ఉదయం) జోగుళాంబ గద్వాల జిల్లా మనోపాడ్, శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ల లో పనిచేస్తు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన కె.చెన్న కేశవులు, ఎన్.వెంకప్ప ల ను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తన కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి పట్టీలను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... పదోన్నతుల తోనే పోలీసులకు గుర్తింపు తో పాటు, వీధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు . ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి నగర్ సి ఐ టాటా బాబు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరాలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



వరంగల్ జూన్ 10 ( ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ నగరంలోని ప్రసిద్ధి చెందిన సిద్దేశ్వరాలయంలో మంగళవారం జేష్ఠ మాసం పురస్కరించుకొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి సుబ్రహ్మణ్యస్వామిని సందర్శించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



ప్రవీణ్ ని సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

## మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్‌కు సన్మానం

మెట్‌పల్లి , జూన్ 10 (ప్రభాత ఉదయం) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన మాసుల ప్రవీణ్ ను గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటెల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సంగు గంగాధర్ శాలువతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్‌గా బండి రమేష్ నియామకం

**శుభాకాంక్షలు తెలిపిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**



కూకట్‌పల్లి, జూన్ 10(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని వారి నూతన కార్యాలయంలో (కైతలాపూర్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడు సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి బండి రమేష్ చేస్తున్న సేవలను అధిష్టానం గుర్తించి ఈ పదవిని అందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. బండి రమేష్ కు ఈ పదవి రావడంతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు.



## మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన రాయచూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు

**ఏరువాక పౌర్ణమి సాంస్కృతిక కార్యక్రమాల ఆహ్వాన పత్రిక అందజేత**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణస్వీకరణ చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం మక్తల్ పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాయచూర్ కు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏరువాక పౌర్ణమి సందర్భంగా రాయచూర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మున్నూరు కాపు సాంస్కృతి క కార్యక్రమాక వేడుకల్లో పాల్గొనవలసింది మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేశారు. మంత్రి వర్గంలో చోటు కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచూరు మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608